విద్యార్థి దశ ఎంతో కీలకం



విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న డా.సావంత్ తదితరులు

ఉప్పల్: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని విశ్రాంత సైంటిస్టు డా.కేపీ సావంత్ కుమార్ అన్నారు. హబ్సిగూడ కిడ్జీ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా సావంత్ మాట్లాడుతూ చిన్న చిన్న కథల ద్వారా విద్యార్థులను ఆకట్టుకుంటూ చదువుపై శ్రద్ధ కలిగేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అనూజ్ అరోర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్

ఘట్‌కేసర్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో శనివారం నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్ అన్నారు. బంధన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో కాంగ్రెస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మశ్చేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజ్‌ముదిరాజ్, వాజిద్, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సాయిచరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులుయాదవ్, నాయకులు చిత్తారి యాదవ్, రాంరెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్‌ముదిరాజ్, మల్లేశ్‌యాదవ్, లోకేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటీ ఎన్నిక


కాంపాటి జీవన్


ఇనుప సురేష్

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ఆర్మూర్ రాజు ఆధ్వర్యంలో భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ అధ్యక్షులుగా కాంపాటి జీవన్, కార్యదర్శిగా ఇనుప సురేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి మాట్లాడుతూ.. ప్రజల మనుగడ కోసం జరిపే పోరాటాలకు సంఘీభావంగా భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆటపాటలతో చైతన్యపర్చాలని సూచించారు. కార్యక్రమంలో రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో బీఆర్‌ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరుతున్న మేడ్చల్ జెడ్పీటీసీ దంపతులు శైలజవిజయానంద్‌రెడ్డి



మేడ్చల్: మేడ్చల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్‌ఎస్‌కు షాక్‌లు తగులుతున్నాయి. మేడ్చల్ మండల జెడ్పీటీసీ సభ్యులు శైలజవిజయానంద్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా, శ్రీరంగవరం సర్పంచ్‌గా పని చేసిన విజయానంద్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సభ గుండ్లపోచంపల్లిలో ఉండటంతో ఆయన సమక్షంలో శనివారం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. విజయానంద్‌రెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిలకు నమ్మిన బంటు. గత ఎన్నికల్లో ఆయన కీలక నాయకుడిగా పనిచేశాడు. ఎన్నికలకు ముందు జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి పార్టీకి రాజీనామా చేయడంతో ఆయనపై అవిశ్వాసం పెట్టి జెడ్పీటీసీ సభ్యులు శైలజను జెడ్పీ చైర్‌పర్సన్ చేస్తామని చెప్పారు. పలుమార్లు పలు వేదికలపై శైలజను జెడ్పీ చైర్ పర్సన్‌గా ఎమ్మెల్యే మల్లారెడ్డి సంబోధించారు. ఆమె భర్త విజయానంద్‌రెడ్డి ఆ దిశలో రాజకీయాలు సైతం నడిపాడు. జెడ్పీటీసీలతో కలిసి కలెక్టర్‌కు అవిశ్వాసం నోటీసులు ఇవ్వడం, మిగిలిన ఇద్దరు జెడ్పీటీసీలతో క్యాంపు రాజకీయం చేయడం వంటి కార్యక్రమాలు చేశాడు. జెడ్పీ చైర్మన్ అవుతామని భావించిన నేతలు మూడు నెలల్లో బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం చర్చనీయాంశంగా మారింది.

మరికొంతమంది నేతలు..

బీఆర్‌ఎస్ మేడ్చల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, మరో కీలక నేత ఆర్.రాఘవేందర్‌గౌడ్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు విజయ్ తదితరులు కాంగ్రెస్ చేరుతున్నట్లు సమాచారం.

లష్కర్ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలి

సికింద్రాబాద్: లష్కర్ ప్రత్యేక జిల్లా ఏర్పాటును కోరుతూ లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఉమ్మడి హైదరాబాద్ జిల్లాలో సికింద్రాబాద్ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని స్పీకర్‌కు వివరించారు. ఇందుకు స్పందించిన స్పీకర్ ప్రత్యేక జిల్లా ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చినట్టు పవన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జిల్లా సాధన సమితి ప్రతినిధులు సాదం బాల్‌రాజ్‌యాదవ్, శైలేందర్, సునీల్‌ముదిరాజ్, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్ మహిళా అవార్డులు అందజేత

చిక్కడపల్లి: అవని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా త్యాగరాయగానసభలో నిర్వహించిన స్టార్ మహిళా అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ రంగాల నుంచి ఎంపిక చేసిన ప్రముఖ మహిళలకు అవార్డులు ప్రదానం చేశారు. దేశ ఔన్నత్యాన్ని పెంపొందించడంలో మహిళలు తమదైన పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ నారాయణ, కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, నిర్వహణ సంస్థ అధ్యక్షురాలు ఎస్.విజయ, ప్రముఖులు ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

అంతా శివమయం


కీసరగుట్టలో పాలాభిషేకం చేస్తున్న యువతి

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ పరిధిలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు ఉపవాసం ఉన్నారు. అన్ని ప్రాంతాల్లోని శివాలయాల్లో రాత్రి వరకు పూజలు నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు. కొంతమంది రాత్రి వేళలో స్వామివారి దర్శనం అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. విద్యుత్ వెలుగుల్లో ఆలయాలు వెలిగిపోయాయి.

– మల్కాజిగిరి/ఉప్పల్ జోన్ బృందం


రామలింగేశ్వర ఆలయంలో స్వామి వార్లకు కల్యాణం


మల్లాపూర్ నందీశ్వరాలయంలో అభిషేకం చేస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి


మల్లన్న దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సునీత


రామంతాపూర్ శివాలయంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి


మౌలాలి భరత్‌నగర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి


కుషాయిగూడ పాత శివాలయంలో..


పూజల్లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


అభిషేకం చేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్


ఉప్పల్ మినీ శిల్పారామంలో..


మల్కాజిగిరిలో పూజల్లో సతీసమేతంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి


అల్వాల్ ఉమామహేశ్వర ఆలయంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి


కానాజీగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో రుద్రాభిషేకం




బోడుప్పల్ ఈదయ్యనగర్ కాలనీలో కార్పొరేటర్ బొమ్మక్ సుగుణ దంపతులు


వాణినగర్‌లో పూజల్లో మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్


మల్కాజిగిరిలో అభిషేకం చేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్


ఉప్పల్ వెలుగుట్ట భ్రమరాంభిక సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో..

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు


మహిళలను సన్మానిస్తున్న జేజీఆర్ పాఠశాల నిర్వాహకులు


చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని సత్కరిస్తున్న మహిళలు

బోడుప్పల్: బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ప్రోత్సహిస్తే పురుషులతో సమానంగా ఉంటారన్నారు. మారుతున్న కాలాన్ని దృష్టిలో పెట్టుకుని చిన్నతనం నుంచి బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాధన మానసిక దివ్యాంగుల సంస్థలో..

మల్లాపూర్: నాచారం సాధన మానసిక దివ్యాంగుల సంస్థలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాధన మానసిక సంస్థ వ్యవస్థాపకురాలు పి.సురేఖారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలు ఘనంగా సత్కారించారు. సాధన సంస్థ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

కుషాయిగూడ: మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. డివిజన్‌కు చెందిన పలువురు మహిళలు ఆమెను ఘనంగా సత్కరించారు. శేర్ మణెమ్మ, మాకవరం శ్రీదేవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

గౌతంనగర్: మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ హాజరై మహిళా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని, నాయకులు ప్రవీణ్, బీకె.శ్రీనివాస్, శంకర్, వినోద్‌యాదవ్, నాగరాజు, ఉమామహేశ్వరి, సంపత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతినగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

అఖండ జ్యోతి యాత్ర ప్రారంభం

కాచిగూడ: లక్ష్మీనరసింహ స్వామి 30వ అఖండ జ్యోతి యాత్రను శుక్రవారం బర్కత్‌పురలో యాదాద్రి భవన్ వద్ద ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐలయ్య ప్రత్యేక పూజలు చేసి యాత్ర రథాన్ని కొద్ది దూరం నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖండ జ్యోతి రథయాత్రకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే యాత్రకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ.. కట్టుదిట్టమైన అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. రథయాత్ర ఈనెల 11వ తేదీ నాటికి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రామకృష్ణారావు, డీఈఓ భాస్కరశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, యాత్ర కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు డాక్టర్ ఎల్లంపల్లి బుచ్చిరెడ్డి, శ్రీకాంత్ పడాల, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్ రావు, కార్పొరేటర్ కన్నె ఉమా రమేశ్‌యాదవ్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, పి.సురేశ్, ఏఈఓ రఘు పాల్గొన్నారు.


యాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

షీరో సంస్థకు ఉత్తమ పురస్కారం

కాచిగూడ: దక్షిణాది రాష్ట్రాలలో రెండు వేలకు పైబడి మహిళలు తమ వంటకాలతో ఇంటి నుంచే స్థిరమైన ఆదాయం పొందేలా చేయూతనిస్తున్న షీరో హోమ్ ఫుడ్ సంస్థను 'ఉత్తమ హోమ్ ఫుడ్ అండ్ మహిళా ఉపాధి' పురస్కారం వరించింది. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలివేట్స్ ఎలైట్ సంస్థ వ్యవస్థాపకుడు రవికిశోర్ షీరో హోమ్ ఫుడ్ మహిళా సాధికారికత సంస్థ కోఆర్డినేటర్ పి.విజయ్‌వర్మకు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌వర్మ మాట్లాడుతూ.. సంస్థ వ్యవస్థాపకులు తిలగరసు, జయశ్రీ మూడేళ్ల క్రితం ప్రారంభించిన షీరో ఉచిత ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇప్పటి వరకు 2 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించామన్నారు.



భవిష్యత్తులో మిలియన్ మంది మహిళలకు ఉపాధి ఇవ్వడమే సంస్థ లక్ష్యమని చెప్పారు. తెలుగు రాష్ట్రాల మాస్టర్ ఫ్రాంచైజీ ఓనర్‌గా వ్యవహరిస్తున్న సువర్ణాదేవికి ఈ అవార్డు దక్కడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో జాతీయ ఫిలిం సెన్సార్‌బోర్డు మెంబర్ సిద్ధవతం ప్రసన్నలక్ష్మి, మిసెస్ ఇండియా 2022 షెర్రీ తదితరులు పాల్గొన్నారు.